శనివారం 26 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను


RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






చల్లగా తాగుదామని ఓపెన్ చేయబోతే.... బడ్ వైజర్ బీరులో బల్లి... మైండ్ బ్లాంక్ సీన్! 2లో



భర్తను చెట్టుకు కట్టేసి.. అతడి కళ్ల ముందే భార్యపై గ్యాంగ్ రేప్ 2లో



జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులపై రాహుల్ గాంధీ స్పందన.. కేంద్రంపై ఫైర్.. 3లో



ఈ దీపావళికి 'మోడీ లడ్డూ' స్పెషల్ ఏందంటే...!3లో

## దీపావళికి ముందే పేలుతున్న పొలిటికల్ బాంబులు



## మంత్రి పొంగులేటి కామెంట్స్‌పై దుమారం..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: సౌత్ కొరియా పర్యటనలో ఉన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. సీయోల్ నగరంలో ఉన్న హన్ రివర్ ప్రాజెక్టు సందర్శనకు ఆయన కొంతమంది బృందంతో అక్కడికి వెళ్లారు. నాలుగు రోజులపాటు సాగిన ఈ పర్యటనలో ఆయనతోపాటు జర్నలిస్టులు, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల పాల్గొన్నారు. రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ఈ బృందం అధ్యయనం చేసి తిరిగి బయలుదేరింది. అయితే అక్కడే టీవీ9 తో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కొన్ని ఆసక్తికరమైన సంచలనమైన వ్యాఖ్యలు చేశారు. మూసీ రివర్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూనే.. పొలిటికల్ అంశాలపై బాంబులు పేల్చారు. సౌత్ కొరియా నుంచి హైదరాబాద్‌లో ఫ్లైట్ దిగేలోగా, బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఉంటాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశ్నా మంత్రి పొంగులేటి. దీపావళి కంటే ముందే బాంబులు పేలబోతున్నాయన్నారు మంత్రి పొంగులేటి.. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉండబోతున్నాయన్నారు. ఒకటి నుంచి తొమ్మిది వరకు నిందితుల లిస్ట్ సైతం రెడీ అయిందని, ఒక్కొక్కరుగా అరెస్టు అవుతారంటూ చెప్పారు. దాంతోపాటే పదేళ్ల ప్రభుత్వంలో చేసిన అక్రమాల చిట్టా తయారుగా ఉంది. ఇక లోపలికి వెళ్ళడమే మిగిలింది అంటూ కామెంట్స్ చేశారు.గత రెండు రోజులుగా పొంగులేటి సియోల్ లో చేసిన కామెంట్స్ పై తెలంగాణలో రచ్చ మొదలైంది. ప్రజల్లోనూ ఆసక్తికర చర్చ స్టార్ట్ అయింది. ఇదే సమయంలో భారత్ రాష్ట్ర సమితి నేతలు మాత్రం పొంగులేటివి ఉత్తుత్తి టపాసులు అంటూ కామెంట్ చేయడం మొదలుపెట్టారు. ఇలాంటి ఉత్తుత్తి టపాసులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు. ఏదో కేసు పెట్టి అరెస్ట్ చేస్తారేమో.. చేసుకోండి, అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు కేటీఆర్. అంతేకాదు సోషల్ మీడియాలో ఆయన ఫ్లైట్ దిగగానే బాంబులతో స్వాగతం అంటూ బీఆర్ఎస్ నేతలు పోస్టర్లు రెడీ చేశారు. పిఎస్ఆర్ మూసీ బాంబ్, పొంగులేటి 15,0000 వాలా, పొంగులే బాంబ్, మూసీ ముతాకి స్వాగతం అంటూ సోషల్ మీడియాలో పింక్ బ్యాచ్ వెల్కమ్ చెప్పేందుకు రెడీ అయింది. లక్షా యాభై వేల కోట్ల మూసీ ప్రాజెక్టును సూచిస్తూ గ్రాఫిక్స్ లో ఈ పోస్టర్లు రెడీ చేశారు. పొంగులేటి సౌత్ కొరియాలో ఆల్రెడీ ఫ్లైట్ ఎక్కారు.. ఈరోజు రాత్రి కల్లా హైదరాబాద్‌లో దిగిపోతారు. మరీ ఆయన చెప్పిన బాంబులేవీ ఇక్కడ పేలలేదు అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రశ్నిస్తోంది. హైట్ కోసం కొన్ని కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు తప్పా.. అసలు మ్యాటర్ లేదని ఎత్తిపొడుస్తోంది బీఆర్ఎస్.

## బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతాం: సీఎం రేవంత్ రెడ్డి




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: గాంధీ వారసులుగా మేం బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏబీపీ నెట్ వర్క్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ది సౌతర్న్ రైసింగ్ సమ్మిట్ 2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సదస్సును ప్రారంభించి తన విజన్‌ను ఆవిష్కరించారు. అంతర్జాతీయ దస్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూ ఘాట్ అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉందన్నారు. పటేల్ విగ్రహంలా%ా% బాపూ ఘాట్ లో గాంధీజీ విగ్రాహాన్ని ఏర్పాటు చేస్తామనిత తెలిపారు. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. గాంధీ వారసులుగా మేం బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీన్ని బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయి? అని సీఎం ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారతానికి చెందిన రాజకీయ, పారిశ్రామిక, సినీ ప్రముఖులు, రచయితలు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

### బాధ్యత గల మహిళా మంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలా..

## కొండా సురేఖకు కోర్టు మొట్టికాయలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది.

## కానిస్టేబుళ్లకు గుడ్ న్యూస్..

### పోలీస్ శాఖ కీలక నిర్ణయం





ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: తెలంగాణ వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా పోలీస్ కానిస్టేబుళ్ల భార్యలు ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. తమ భర్తలను కూలీల కంటే హీనంగా చూస్తున్నారని.. దయచేసి రాష్ట్రంలో ఒకే పోలీసు విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా.. ఈ ఆందోళనలపై తెలంగాణ పోలీస్ శాఖ స్పందించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నాయి. గతంలో ఇచ్చిన సెలవుల రద్దు నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాదు.. కానిస్టేబుళ్ల కుటుంబాలతో చర్చలు జరిపేందుకు సిద్ధమని ప్రకటన చేశాయి. దీంతో తెలంగాణలోని బెటాలియన్ కానిస్టేబుళ్లకు కాస్త ఊరట లభించింది.

## వాటిని కూల్చే దమ్ముందా ? ...రేవంత్ రెడ్డి కి కిషన్ రెడ్డి సవాల్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా ? అని ప్రశ్నించారు. మూసీ పరివాహ ప్రాంతం గురించి రేవంత్ కి తెలుసా ? అని తెలిపారు. మూసీ పక్కన అనేక మైసమ్మ దేవాలయాలు, పోచమ్మ దేవాలయాలు, ముత్యాలమ్మ దేవాలయాలు అనేకం ఉన్నాయని అన్నారు. ఏది ముఖ్యం ? సీఎంకు అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. మూసీ సుందరీకరణ ముఖ్యమా ? కాలనీల్లో రోడ్లు వేయడం ముఖ్యమా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేటర్ మున్సిపాలిటీకి, వాటర్ బోర్డ్ కి వీధి లైట్లకు డబ్బులు లేవుగానీ.. లక్ష యాభై వేల కోట్ల అప్పు తెచ్చి మూసీ సుందరీకరణ అవసరమా ? అని ప్రశ్నించారు. మూసీ పక్కన అంతర్జాతీయ స్థాయిలో బస్టాండ్, అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయన్నారు. మూసీ పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్, మెట్రో స్టేషన్ల పరిస్థితి ఎంటి ? అన్నారు. పేదల మీద ప్రతాపం ఎందుకు రేవంత్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసి ప్రక్షాళన కు, మూసి సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేసిందని తెలిపారు. పేదల కూడు గూడు కూలుస్తమంటే ఒప్పుకోమన్నారు. రేవంత్ రెడ్డి కి అర్ధరాత్రి కల పడ్డది%ా% లక్ష 50 వేల కోట్ల మీద కల పడ్డదేమో అంటూ సంచలన వ్యాక్యలు చేశారు. రేవంత్ రెడ్డి సవాల్ ను స్వీకరిస్తున్నమని తెలిపారు. పేద ప్రజల కోసం వాళ్ళ ఇళ్ళల్లో ఉండేందుకు బీజేపీ నేతలు సిద్దమన్నారు. జైళ్లకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం: పోలీసుల అదుపులో నైజీరియా వాసులు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: సిటీలో డ్రగ్స్ సరఫరాపై మరింత ఫోకస్ పెట్టామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. డ్రగ్స్ సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్?గా ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈరోజు జరిపిన తనిఖీల్లో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రెండు డ్రగ్స్ ముఠాలను అరెస్టు చేశామని అన్నారు. హెచ్ న్యూ, పోలీస్ ఆపరేషన్?లో ఆఫ్రికాలోని నైజీరియాకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నాయని అన్నారు. తనిఖీల్లో హుమాయిన్ నగర్?లో 50 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలాగే కంచన్ బాగ్?లో 80 గ్రాముల ఎండీఎంఏ, 10 గ్రాముల ఎల్ఎస్డీ గుర్తించామని వెల్లడించారు. వీటి విలువ మొత్తం రూ.20.75 లక్షలు ఉంటుందని చెప్పారు. అయితే బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్?కు సింథటిక్ డ్రగ్స్ సరఫరా జరుగుతోందని, ఒరిస్సా, ఛత్తీస్ గఢ్, ఏపీ నుంచి గంజాయి రవాణా అవుతోందని తెలిపారు. డ్రగ్స్ సరఫరాలో అబ్దుల్ రెహ్మాన్ అనే వ్యక్తి కీలకంగా ఉన్నాడని అన్నారు. 2014 నుంచి ఆఫ్రికా దేశాల నుంచి ఇక్కడకు స్టూడెంట్ వీసాతో వచ్చి గడువు ముగియడంతో హైదరాబాద్?లో డ్రగ్స్ సప్లై చేస్తున్నారని వెల్లడించారు. కుర్బాకు బెంగళూరులో ఓ సప్లయిర్ ఉన్నాడని, వాట్సప్ గ్రూప్ ద్వారా ఆర్డర్స్, డ్రగ్స్ సప్లై నడిపిస్తున్నట్టు గుర్తించామని తెలిపారు. పోలీసులకు తెలియకుండా జాగ్రత్త పడుతూ దందా నడిపారని, హాష్ ఆయిల్ సప్లై చేసిన ఇమ్రాన్ అనే వ్యక్తిని గత ఫిబ్రవరిలో అరెస్ట్ చేశామని, బెయిల్?పై రిలీజ్ అయి మళ్లీ డ్రగ్స్ దందా చేస్తున్నాడని తెలిపారు. డ్రగ్స్ ఎవరు తీసుకున్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## స్పోర్ట్స్ యూనివర్సిటీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: సీఎం రేవంత్ రెడ్డి అంత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ స్పోర్ట్స్ యూనివర్సిటీపై సీఎం శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. శాట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డితో కలసి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్ సిద్ధం చేయాలని అధికార్లను ఆదేశించారు. నవంబర్ చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్ పూర్తిచేసి, తనకు అందజేయాలని అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీ రూపొందించాలని సూచించారు. అవసరమైతే అంతర్జాతీయ క్రీడల్లో అధిక పతకాలు సాధిస్తున్న వివిధ దేశాల స్పోర్ట్స్ పాలసీ విధానాలను అధ్యయనం చేయమని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## దద్దమ్మ పాలనలో ధర్నాలతో దద్దరిల్లుతున్న తెలంగాణ.. కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ సెటైర్లు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: దద్దమ్మ పాలనలో తెలంగాణ రాష్ట్రం ధర్నాలతో దద్దరిల్లుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిక్కుమాలిన పాలనలో జీవితాలు దిక్కుమొక్కు లేకుండా పోయాయని విమర్శించారు. రాష్ట్రంలో వివిధ సమస్యలపై బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబసభ్యుల ధర్నాలు, రైతులు, గురుకుల టీచర్ అభ్యర్థులు చేస్తున్న ఆందోళనలపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఆయా ధర్నాలకు సంబంధించిన ఆర్టికల్స్ స్క్రీన్‌షాట్స్‌ను పోస్టు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అలంపూర్ నుంచి మొదలు పెడితే ఆదిలాబాద్ వరకు.. గ్రామ సచివాలయం నుంచి మొదలు రాష్ట్ర సచివాలయం వరకు.. రైతు నుంచి మొదలు రైస్ మిల్లర్ల వరకు.. కార్మికుని నుంచి మొదలు కాంట్రాక్టర్ల వరకు.. టీచర్ల నుంచి మొదలు పోలీస్ కుటుంబాల వరకు.. అవ్వతాతల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు.. విద్యార్థుల నుంచి మొదలు విద్యావంతుల వరకు.. నిరుద్యోగులు మొదలు ఉద్యోగుల వరకు.. కాంగ్రెస్ ప్రజాపతినిధుల నుంచి మొదలు ప్రతిపక్ష నాయకుల వరకు.. ఒక్కరా ఇద్దరా ముగ్గురా మూలకున్న ముసలవ్వ మొదలు బడిపిల్లల దాక ధర్నాలు, నిరసనలు చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. అడా ఇడా అంతటా ' వద్దురా నాయన కాంగ్రెస్ పాలన' అనే ఒక్కటే స్లోగన్ నడుస్తుందని ఎద్దేవా చేశారు. ముందు దగా-వెనక దగా, కుడి ఎడమల దగా.. దగా అని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చింది-కష్టాలు తెచ్చింది అని వ్యాఖ్యానించారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 26 అక్టోబరు 2024



# నీ అయ్యను ఏ పేరుతో పిలవాలో కేటీఆర్ చెప్పాలి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం కానీ హద్దు మీరొద్దంటూ కేటీఆర్ పై బండి సంజయ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ వ్యవహారం నచ్చకనే ప్రజలు బుద్ధి చెప్పారని, ఏది పడితే అది మాట్లాడటానికి మాకు సంస్కారం అడ్డు వస్తుందన్నారు బండి సంజయ్. ఎవరి భాష ఏంటీ , ఎవరి సంస్కారం ఏంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. నోటీసులకు నోటీసులతోనే సమాధానం చెప్తా అని ఆయన బండి సంజయ్ వెల్లడించారు. కేటీఆర్ కు లీగల్ నోటీసులు పంపిస్తా అని, కేటీఆర్ నీ అయ్య, నీ కుటుంబ సభ్యులు వచ్చి డ్రగ్స్ పై సంబంధం లేదని గుండె మీద చేయి వేసుకొని ప్రమాణం చేయమని చెప్పు అని ఆయన అన్నారు. పార్టీలు మారిన వాళ్ళు వ్యభిచారులు అయితే నీ అయ్యది ముందు ఏ పార్టో కేటీఆర్ చెప్పాలని బండి సంజయ్ మండిపడ్డారు.. పార్టీ మారిన వాళ్ళు వ్యాబిచారులు అయితే నీ అయ్యను ఏ పేరుతో పిలవాలో కేటీఆర్ చెప్పాలని బండి సంజయ్ ధ్వజమెత్తారు. దీపావళి వరకు అరెస్టు చేస్తామని కాంగ్రెస్ అంటుందని, అరెస్టు చేస్తే మీ అంతు చూస్తామని బీఆర్ఎస్ అంటుందన్నారు. రెండు పార్టీలు ఒక్కటే, దోందు దొందే అని ఆయన అన్నారు. నువు కొట్టినట్టు చేయు, నేను ఏడ్చినట్టు చేస్తా అన్నట్టు కాంగ్రెస్ బీఆర్ఎస్ లు చేస్తున్నాయని బండి సంజయ్ అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 25: అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన ఖాజా అనారోగ్యంతో భాద పడుతూ హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.1లక్ష విలువగల అనుమతి పత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ భాదితుడి కుటుంబసభ్యలకు అందజేశారు.





అంబర్ పేట డివిజన్ కు చెందిన బి.నవీన్ కిడ్నీ సంబంధిత సమస్యతో బాధ పడుతూ ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించుకున్నాడు. ఆయనకు మాజీ మంత్రి హరీశ్ రావు రెకమండ్ లెటర్ తో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.36 వేల విలువగల చెక్కును శుక్రవారం గోల్నాక కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ బాధితుడికి అందజేశారు.

ఇయ్యాల్టి న్యూస్, అంబర్పేట, అక్టోబర్ 25

# నడకదారిలో తిరుమలకు వెళ్లే భక్తులకు అలర్ట్ ..?

## ఈ సూచనలు పాటించాల్సిందే..!



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 25: అలిపిరి, శ్రీవారి మెట్టుమార్గాల నుంచి శ్రీహరి దర్శనం కోసం తిరుమలకు కాలి నడకన వెళ్ళాలంటే కొన్ని సూచనలు పాటించాల్సిందేనని చెబుతోంది తిరుమల ది. ఈ మధ్య కాలంలో భక్తుల్లో గుండె సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు కావడంపై టీటీడీ అప్రమత్తం అయ్యింది. ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ పలు సూచనలు చేసింది. 60 ఏళ్ల దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిది కాదంటోంది టీటీడీ. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తిరుమల కొండకు నడక దారిన రావడం శ్రేయస్కరం కాదని టీటీడీ చెబుతోంది. తిరుమల కొండ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుందని స్పష్టం చేస్తోంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్న విషయం కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బస వ్యాధిని తీవ్రతరం చేసే అవకాశం ఉందని ప్రకటన లో పేర్కొంది టీటీడీ. భక్తులు తదను గుణంగా తగిన జాగ్రత్తలు తీసుకో వాలంటున్న టీటీడీ.. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చని టీటీడీ చెబుతోంది. కాలినడకన వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గం లోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్య సహాయం పొందవచ్చని టీటీడీ సూచిస్తోంది. తిరుమలలోని ఆశ్వినీ ఆసుపత్రి, ఇతర వైద్యశాలల్లో 24ఐ7 వైద్య సదుపాయం పొందవచ్చన్న టీటీడీ భక్తులకు తెలియజేస్తోంది. దీర్ఘకాలిక కిడ్ని వ్యాధిగ్రస్తులకు అత్యవసర పరిస్థితుల్లో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉందని పేర్కొంది టీటీడీ. తిరుమలకు కాలినడకన రాదలచిన భక్తులు తప్పనిసరిగా సూచనలు పాటించి సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# కల్యాణ మండపం నుంచి జారుకున్న పెళ్లికూతురు..

## చివరి నిమిషంలో ఆగిన పెళ్లి..



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 25: కొన్ని సినిమాల్లో చూస్తుంటాం.. తాళికట్టే సమయంలో వచ్చి హీరో.. పెళ్లి ఆపేస్తుంటాడు.. మరికొన్ని సినిమాల్లో ముహూర్తం సమయానికి వచ్చి.. పెళ్లి కూతురును లేవదీసుకుపోతారు.. ఇంకా కొన్ని మూవీస్లో పెళ్లికూతురే.. మండపం నుంచి వెళ్లిపోతుంది.. అయితే, రీల్ లైఫ్లోనే కాదు.. రియల్ లైఫ్లోనూ ఎలాంటి ఘటనలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయి.. తాజాగా, కర్నూలు జిల్లా పత్తికొండలో అన్ని ఏర్పాట్లు చేశారు.. సగం కార్యక్రమాలు పూర్తి చేశారు.. కానీ, పెళ్లి సమయానికి పెళ్లి కూతురు వెళ్లిపోవడంతో.. ఆ మ్యారేజ్ పీటలపైనే నిలిచిపోయినట్టు అయ్యింది.. ఈ ఘటనలకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అనంతపురానికి చెందిన నరేంద్ర కుమార్ కుమార్తె వైష్ణవికి, కృష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామానికి చెందిన బజారి కుమారుడు విశ్వాసికి పెద్దలు పెళ్లి నిశ్చయించారు. తెల్లవారితే పెళ్లి ,రాత్రి సంప్రదాయాల ప్రకారం చిన్నతంబులం,పెద్ద తాంబూలం కూడా చేశారు. అయితే అమ్మాయికి ఇష్టం లేకపోవడంతో.. తెల్లవారుజామున 4 గంటల సమయంలో.. పత్తికొండలోని గోపాల్ ప్లాజా కళ్యాణ మండపం నుండి గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోయింది. దీంతో.. మరికొన్ని గంటలలో జరగాల్సిన పెళ్లి నిలిచిపోయింది. పెళ్లి నిలిచిపోవడంతో పెళ్లి కుమార్తె తండ్రి కన్నీరు మున్నీరయ్యారు. పత్తికొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే, తెల్లవారుజామున 4 గంటలకు కళ్యాణ మండపం నుండి ఒక అబ్బాయితో బైక్ పై వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. జరగాల్సిన పెళ్లి ఒక్కసారిగా నిలిచిపోవడంతో అటు పెళ్లికూతురు, ఇటు పెళ్లి కుమారుడు బంధువులు నిరుత్సాహంగా ఉండిపోయారు. ఏమైనా ఉంటే పెళ్లికి ముందే చూసుకోవాలని.. అన్ని అయిపోయిన తర్వాత అమ్మాయి ఇలా చేయడం మంచిపద్ధతి కాదంటూ అబ్బాయి బంధువులు వాపోయారు..

## అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి.. మంత్రి ఉత్తమ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: హైదరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, అభివృద్ధిలో రియల్టర్లు, బిల్డర్లు భాగస్వామ్యం కావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్లో శుక్రవారం 14 వ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ సభలో మాట్లాడిన ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ మాట్లాడుతూ.. రియల్టర్లతో పాటు నిర్మాణాదారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, పాలనాపరమైన అభివృద్ధి ఇకపై సులభతరం కానుందని తెలిపారు. ఇప్పటికే అనుమతులు పొందిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్రేడాయి మరియు ట్రెడాలు ప్రత్యేకమైన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రియల్టర్ల సమస్యల పరిష్కారానికి ఈ కమిటీలతో చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి చెందుతోందని, ఈ అభివృద్ధిలో రియల్టర్లు, బిల్డర్లు భాగస్వామ్యం కావాలని కోరారు. అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత ఉందని, హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో 10 వేల కోట్లు కేటాయింపులు చేసిందని గుర్తు చేశారు.

## చల్లగా తాగుదామని ఓపెన్ చేయబోతే....

# బడ్ వైజర్ బీరులో బల్లి...మైండ్ బ్లాంక్ సీన్!



ఇయ్యాల్టి న్యూస్, వికారాబాద్, అక్టోబర్ 25: పార్టీ చేసుకుందామని స్థానిక దుకాణంలో పెద్ద ఎత్తున బీర్లు కొనుగోలు చేశాడో వ్యక్తి. ఆనక వాటిని తీసుకొచ్చి.. ఓపెన్ చేయబోగా బీరు సీసాలో కనిపించిన దృశ్యం చూసి గుడ్లు తేలేశాడు. బీరు సీసాలో ఓ సరీసృపం తేలుతూ కనిపించింది. దీంతో పరాషానైన సదరు వ్యక్తి బాటిల్ను ఓపెన్ చేయకుండానే నేరుగా షాప్కు తీసుకెళ్లాడు. ఇదేంటని ప్రశ్నించగా.. తమకేం తెలియదని దబాయించడంతో చిర్రెత్తిపోయిన సదరు వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఈ షాకింగ్ ఘటన తెలంగాణలోని వికారాబాద్ జిల్లాలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది. వివరాల్లోకెళ్తే.. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి, అనంతయ్య ఇద్దరూ స్నేహితులు. వీరు పార్టీ చేసుకోవడానికని రూ.4వేల విలువైన మద్యం సీసాలను స్థానికంగా ఉన్న ఓ వైన్ షాపు నుంచి కొనుగోలు చేశారు. బీర్లతో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన మందును ఇంటికి తీసుకెళ్లారు. తీరా పార్టీ చేసుకుందామని బీరు బాటిల్ ఓపెన్ చేయబోతే అందులో ఏదో తేలుతూ కనిపించింది. ఇదేంటా అని క్షుణ్ణంగా పరిశీలించి చూడగా.. మైండ్ బ్లాంక్ అయ్యే సీన్ కనిపించింది. బడ్వైజర్ బ్రాండ్కు చెందిన బీరు బాటిల్లో లోపల చనిపోయిన బల్లి తేలుతూ కనిపించింది. దీంతో ఒక్కసారిగా షాకైన స్నేహితులు ఇద్దరూ బాలిల్ ఓపెన్ చేయకుండానే.. దానిని కొనుగోలు చేసిన షాపుకు తీసుకెళ్లారు


## సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతం,

# నామినేటెడ్ పదవుల భర్తీపై సీఎం ఫోకస్..



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 25: సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతం, నామినేటెడ్ పదవుల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారు. ఈ క్రమంలో.. రేపటి నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు చర్చించారు. రేపు టీడీపీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం కానుంది. రూ.100 సభ్యత్వంతో రూ. 5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా సభ్యత్వ కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ రూపొందించింది. రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి ఉండవల్లి నివాసంలో చంద్రబాబు కసరత్తు ప్రారంభించారు. మూడు గంటల పాటు పదవులపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేశారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొదటి ఫేజ్లో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో ఈ దఫా లిస్ట్ ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. కష్టపడిన వారికి పదవి అనే విధానంలో విస్తృత కసరత్తు చేస్తున్నారు చంద్రబాబు నాయుడు. దీని కోసం వివిధ మార్గాల ద్వారా వచ్చిన సమాచారాన్ని సీఎం విశ్లేషిస్తున్నారు.

# 'ఇంటికి వెళ్తే నాన్న కొడుతున్నాడు.. నేను వెళ్లను'.. స్కూళ్లోనే దాక్కున్న చిన్నారి!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25: సాధారణంగా పిల్లలకు నాన్నే రోల్ మోడల్. ముఖ్యంగా ఆడ పిల్లలకు అమ్మతో కంటే నాన్నతో ఎక్కువగా అనుబంధం ఉంటుంది. వారికి తండ్రే తొలి హీరో అతనితోనే వారికి ఎక్కువగా సాన్నిహిత్యం ఉంటుంది. కానీ ఈ బాలిక మాత్రం తండ్రి పేరు చెబితేనే.. వణికిపోతోంది. ఇంటికి వెళ్ళేదీ లేదంటూ మారాం చేస్తోంది. ఆ బాలికకు ఏమైంది..? తండ్రిని చూసి ఎందుకు భయపడుతుందో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..! హైదరాబాద్ పాతబస్తీ బాబానగర్కు చెందిన అక్బర్ దంపతులు యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బంగారుగడ్డలో భార్య మీద నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్త, కూతురుని వదిలి తన కుమారుడితో కలిసి తల్లి గారింటికి వెళ్ళిపోయింది భార్య. కూతురు స్థానిక ప్రాధమిక పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. మద్యానికి బానిసైన అక్బర్ కోపాన్ని కూతురుపై చూపిస్తున్నాడు. ఇంటి రాగానే దెబ్బలు కొడుతూ, ఎవరికైనా అమ్మేస్తాననీ బెదిరించాడు. తండ్రి భయంతో స్కూల్ వచ్చిన బాలిక తోటి విద్యార్థులతో విషయం చెప్పింది. ఇంతలోనే మద్యం మత్తులో ఉన్న అక్బర్ కూతురుని తీసుకువెళ్లడానికి స్కూలుకు వచ్చాడు. తాను తండ్రితో వెళ్ళనని.. తనను అమ్మేస్తానని బెదిరిస్తున్నాడని భయంతో వణికిపోయింది. అయితే, తన కూతురిని తనతో పంపించాలని ఉపాధ్యాయులతో గొడవకు దిగాడు. విషయం పోలీసులకు తెలియడంతో పోలీసులు అమ్మాయిని చైల్డ్ వెల్ఫేర్ కు అప్పగించారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 26 అక్టోబరు 2024



# నష్టాల్లో భారత స్టాక్ మార్కెట్ !

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, అక్టోబర్ 25: భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం కూడా నష్టాలతో ముగిసింది. ఫార్మా, ఎఫ్ఎంసీజీ రంగాలు మినహా, మిగిలిన అన్ని రంగాల్లో భారీగా అమ్మకాల ఒత్తిడి నెలకొనడంతో సెన్సెక్స్, నిఫ్టీ తీవ్రంగా నష్టపోయాయి. సెన్సెక్స్ 662.87 పాయింట్ల నష్టంతో 79,402.99 వద్ద ముగియగా... నిఫ్టీ 218.60 పాయింట్లు నష్టపోయి 24,180.80 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ మధ్యాహ్నం తర్వాత 800 పాయింట్ల మేర నష్టపోయినప్పటికీ, ముగింపు సమయానికి కొద్దిగా కోలుకుంది. ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, హిందూస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల బాటలో పయనించగా... ఇండస్ ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ, మారుతి, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్ షేర్లు నష్టపోయాయి.





## పూటుగ తాగిన మహిళా పోలీస్... నడి రోడ్డుపై బాలికకు లిప్‌కిస్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 25: పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురిలోని వార్డు నంబర్ 46లో మహిళా పోలీసు అధికారిపై తీవ్ర ఆరోపణ సంచలనం సృష్టించింది. బుధవారం రాత్రి పింక్ మొబైల్ పెట్రోలింగ్ వ్యాన్‌లో విధులు నిర్వహిస్తుండగా మహిళా పోలీసు అధికారి ఇద్దరు మైనర్లను కొట్టారు. ఈ సంఘటన వీడియో వైరల్ అయ్యింది. ఆ సమయంలో స్థానిక నివాసితులలో ఆగ్రహానికి దారితీసింది. దాంతో అక్కడి వారు పోలీసు సిబ్బందికి వ్యతిరేకంగా హింసాత్మక నిరసనలకు దారితీసింది. అసలు విషయంలోకి వెళితే., బుధవారం రాత్రి సిలిగురిలోని 46వ వార్డులోని పాఠశాల మైదానంలో ఓ అబ్బాయి, బాలిక కలిసి మాట్లాడుకుంటున్నారు. స్కూల్ గ్రౌండ్స్‌లో తాము కేవలం స్నేహితులుగా మాట్లాడుకుంటున్నామని.. దాడికి గురైన మైనర్లు తెలిపారు. వారి ప్రకారం, వారు ఎలాంటి అసభ్య ప్రవర్తనకు, అక్రమాలకు పాల్పడలేదని.. కానీ, ఒక్కసారిగా లేడీ పోలీస్ సిబ్బంది పింక్ మొబైల్ వ్యాన్ దిగి తమపై




దాడి చేశారని తెలిపారు. మహిళల భద్రతను పెంచేందుకు సిలిగురి మెట్రోపాలిటన్ పోలీసుల చొరవతో పింక్ మొబైల్ పెట్రోలింగ్ వ్యాన్‌లు ప్రారంభమయ్యాయి. అకస్మాత్తుగా పెట్రోలింగ్ వ్యాన్‌లోని మహిళా పోలీసులు ఇద్దరు మైనర్లను ఎటువంటి కారణం లేకుండా కొట్టడం ప్రారంభించారని సమాచారం. ఘటనను చూసిన స్థానికులు ఆగ్రహంతో మహిళా పోలీసు సిబ్బందిని చుట్టుముట్టారు. ఇద్దరు మైనర్లను ప్రశ్నించకుండా దుర్భాషలాడారని స్థానికులు ఫిర్యాదు చేశారు. మైనర్ తల్లి కూడా తన కుమార్తె, ఆమె స్నేహితుడిపై అన్యాయంగా దాడి చేశారని.. డ్యూటీలో ఉన్న మహిళా పోలీసు అధికారి మద్యం మత్తులో ఉన్నారని ఆరోపించారు. ఈ ఘటనలో సిలిగురి ప్రాంతంలో తనియా రాయ్ అనే అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ తాగి డ్యూటీకెక్కింది. నడుచుకుంటూ వెళ్తున్న వారిని ఆపి వివరాలు ఆరా తీసింది. ఈ నేపథ్యంలో మీ నుంచి మందు వాసన వస్తోంది మేడమ్.. దూరంగా ఉండండి అని ఆ బాలిక అనడంతో, ఒట్టు నేను తాగలేదు.. కావాలంటే చూడూ అని ఓ బాలికకు లిప్ కిస్ ఇచ్చింది. దింతో ఇప్పుడు ఈ ఘటన హాట్ టాపిక్ గా మారింది. ఘటన జరిగిన వెంటనే సీనియర్ పోలీసు అధికారులను సంప్రదించగా.. నిందితులైన మహిళా పోలీసు అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని, ఆమెపై శాఖాపరమైన విచారణ ప్రారంభించామని పోలీసులు తెలిపారు. సిలిగురి మెట్రోపాలిటన్ పోలీసు అధికారి ఒకరు మాట్లాడుతూ.. డ్యూటీ సమయంలో పోలీసు సిబ్బంది ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని అన్నారు. విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఈ దీపావళికి 'మోదీ లడ్డూ' స్పెషల్ ఏందంటే...!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 25: బిహార్‌లోని సంజీవ్ శర్మ ఓ స్వీట్‌షాప్ నడిపిస్తున్నారు. ఆయనకు మోడీ అంటే ఎంతో ఇష్టం. దీంతో మోడీ మొదటిసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు రాయల్ లడ్డూలకు 'మోడీ లడ్డూ' అనే పేరును పెట్టాడు. ఈ లడ్డూలతో అతడికి మంచి పేరు కూడా వచ్చింది. అయితే, ఈ దీపావళి పండగకు మోడీ లడ్డూలను మరింత ప్రత్యేకంగా తయారు చేయాలనుకున్నారు. అందుకనే దీపావళి సందర్భంగా తయారు చేసే లడ్డూలలో పవిత్రమైన గంగాజలాన్ని కలుపుతున్నట్లు ఆ స్వీట్ షాప్ వ్యాపారి వెల్లడించారు. ఇక, మోడీ తొలిసారి ప్రధాని అయినప్పుడు ఆయన గౌరవార్థం మోడీ లడ్డూలను తయారు చేశామని వ్యాపారి సంజీవ్ శర్మ తెలిపారు. ఈ లడ్డూలకు ఎంతో ప్రజాదరణ రావడంతో పాటు నాకు మంచి పేరు కూడా వచ్చిందన్నారు. ఈ లడ్డూల తయారీలో దేశీయంగా తయారైన నెయ్యి, కుంకుమ పువ్వు, బాదం, పిస్తాలను వినియోగిస్తున్నాం.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వారణాసి పార్లమెంట్ సభ్యులు కాబట్టి.. ఈ దీపావళికి ప్రత్యేకంగా పవిత్రమైన గంగాజలంతో మోడీ లడ్డూలను తయారు చేస్తున్నామన్నారు. ఈ లడ్డూలతో గంగా, యమున, సరస్వతి నదుల నాగరికత చరిత్రను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయాలనేది నా యొక్క ఉద్దేశం అని స్వీట్ షాప్ వ్యాపారి సంజీవ్ శర్మ పేర్కొన్నారు.

## డేటింగ్ ఫ్రాడ్.. అమ్మాయి ఆర్డర్ చేసిన కూల్‌డ్రింక్ ధర రూ.16,400..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 25:డేటింగ్ మోసాలు పెరిగాయి. అమ్మాయిలు వలపువలలో పలువురు చిక్కుకుంటున్నారు. తాజాగా యూపీ ఘజియాబాద్‌లో డేటింగ్ ఫ్రాడ్ వెలుగులోకి వచ్చింది. అక్టోబర్ 21న ఢిల్లీకి చెందిన వ్యక్తికి ఘజియాబాద్ నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అవతల నుంచి అమ్మాయి కావడంతో వీరిద్దరి మధ్య రొమాంటిక్ రిలేషన్ ప్రారంభమైంది. ఓ ఫైన్ డే డేట్‌కి అమ్మాయి ఆఫర్ ఇవ్వడంతో మనోడు ఎగరేసుకుని వెళ్లాడు. అయితే, అమ్మాయి ఉచ్చులో చిక్కుకుంటానని సదరు వ్యక్తికి మాత్రం తెలియాదు. కౌశాంబి మెట్రో స్టేషన్‌లో కలుసుకుందామని మొదట ఇద్దరూ అనుకున్నారు. ఆ తర్వాత సదరు అమ్మాయి కౌశాంబిలోని ఓ హెూటల్‌లోని మొదటి అంతస్తులో ఉన్న టైగర్ కేఫ్‌కి తీసుకెళ్లింది. అయితే, ఆ కేఫ్‌ని చూడగానే వ్యక్తికి అనుమానం వచ్చింది. దీనికి ఆన్‌లైన్‌లో దీని గురించి లేకపోవడం, సైన్ బోర్డు కూడా లేకపోవడంతో అనుమానించిన వ్యక్తి తన ఫ్రెండ్‌కి లొకేషన్ షేర్ చేశాడు. తీరా, అమ్మాయి ఒక కూల్ డ్రింక్ ఆర్డర్ చేసింది. బిల్లు కట్టే సమయంలో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అమ్మాయి ఆర్డర్ చేసిన ఒక గ్లాస్ కూల్‌డ్రింక్ ధర రూ. 16,400. దీనిపై అభ్యంతరం చెప్పడంతో అక్కడ ఉన్న



సిబ్బంది. అతడిని బలవంతంగా అడ్డుకుని రూ. 50,000 డిమాండ్ చేశారు. అతని స్నేహితుడికి మొత్తం విషయం చెప్పడంతో అతను పోలీసులకు ఫోన్ చేసి ఘటన గురించి వివరించాడు. దీంతో మొత్తం డేటింగ్ ఫ్రాడ్ వెలుగులోకి వచ్చింది. ఈ గ్యాంగ్‌లో మొత్తం ఐదుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు ఉన్నారు. వీరంతా డేటింగ్ పేరులో యువకులను మోసం చేస్తున్నారు. ఈ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురు అమ్మాయిలు ఢిల్లీకి చెందిన వారు. వీరంతా అన్ని డేటింగ్ యాప్‌లలో ప్రొఫైల్ కలిగి ఉన్నారు. వీరితో డేటింగ్ చేసే వారిని తరుచుగా టైగర్ కేఫ్‌కి పిలిపిస్తుంటారు. వీరి ఆర్డర్ చేసిన డ్రింక్స్ ధరలు వేలల్లో ఉంటాయి. చివరకి బిల్లు కట్టే సమయంలో తాము మోసపోయినట్లు గుర్తిస్తున్నారు. ఒక వేళ డబ్బు చెల్లించకపోతే, వారిపై దాడి చేయడం చేస్తుంటారు. మొత్తం 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. తదుపరి విచారణ జరుగుతోంది. వీరి వలలో ఎంతమంది చిక్కుకున్నారనే వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.

### టెస్లా కార్ క్రాష్..

## బ్యాటరీల్లో మంటలు చెలరేగి నలుగురు భారతీయులు మృతి



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 25:టెక్నాలజీ, సేఫ్టీకి మారుపేరైన ఎలాన్ మస్క్ 'టెస్లా' కార్లు ఇటీవల క్రాష్ అవుతున్న ఘటనల్ని చూస్తూనే ఉన్నాం. తాజాగా కెనడాలో టెస్లా కారు క్రాష్ అయ్యి ఇండియాకు చెందిన నలుగురు వ్యక్తులు మరణించారు. టొరంటో సమీపంలో గురువారం అర్ధరాత్రి తర్వాత కారు డివైడర్‌ని ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా వారు ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నలుగురు భారతీయులు మరణించారు. అయితే, బాధితులు ఎక్కడికి వెళ్తున్నారు.. ఆ సమయంలో టెస్లా సెల్ఫ్ డ్రైవ్ మోడ్‌లో ఉందా..? అనేది స్పష్టంగా తెలియలేదు. మరణించిన వారిలో గుజరాత్‌లోని గోద్రాకు చెందిన 30 ఏళ్ల కేతా గోహిల్, 26 ఏళ్ల నిల్ గోహిల్ ఉన్నారు. వారు మరో ఇద్దరు వ్యక్తులతో ప్రయాణిస్తుండగా, కారులో మంటలు చెలరేగడంతో వారు కూడా మరణించారు. ఇటీవలే కెనడా పౌరసత్వం పొందిన వ్యక్తి కూడా ఈ ఘటనలో మరణించాడు. కారు డివైడర్‌ని ఢీకొట్టడంతో బ్యాటరీలు పేలి మంటలు అంటుకున్నాయి. కారులో ప్రయాణిస్తున్న 20 ఏళ్ల మహిళ, కారు నుంచి బయటకు వచ్చి, వాహనదారుల సాయం కోరినట్లు నివేదికలు చెప్పాయి. ప్రస్తుత ఆమెకు ప్రాణాపాయం తప్పింది. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు పలువురు కారు అద్దాలను పగలగొట్టి సాయం చేసే ప్రయత్నం చేశారు.

## భర్తను చెట్టుకు కట్టేసి.. అతడి కళ్ల ముందే భార్యపై గ్యాంగ్ రేప్..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 25: మానవత్వం సిగ్గుతో తలదించుకునే ఘటన మధ్యప్రదేశ్‌లోని రేవాలో వెలుగు చూసింది. ఓ మహిళపై ఐదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ముందుగా మహిళ భర్తను కొట్టి బందీగా పట్టుకున్నారు. అనంతరం భర్తను చెట్టుకు కట్టేసి అతడి కళ్లముందే భార్యను ఈడ్చుకెళ్లి వేరే ప్రాంతానికి తీసుకెళ్లారు. ఇక్కడ అందరూ ఒక్కొక్కరుగా మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో కొందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారిస్తున్నారు. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తుల ప్రమేయం గురించి బాధితురాలు పోలీసులకు తెలిపింది. కాగా, ఈ ఘటనలో అతని సహచరులు కొందరు కూడా ఉన్నారు. సామూహిక అత్యాచారానికి సంబంధించిన వీడియోను



చిత్రీకరించినట్లు బాధితురాలు తెలిపింది. సోమవారం యువ జంట విహారయాత్ర కోసం గూడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భైరవ్ బాబా పహాడ్ ప్రాంతానికి చేరుకున్నారు. అతను గుడికి కొంచెం ముందున్న కొండ మీద కాలువ దగ్గర కూర్చున్నాడు. ఈ సమయంలో కొంతదూరంలో పార్టీ చేసుకుంటున్న యువకులు మద్యం మత్తులో అక్కడికి చేరుకున్నారు. యువకుడిని బెదిరించి కొట్టారు. అనంతరం భార్యను వేరే ప్రాంతానికి తీసుకెళ్లి సామూహిక అత్యాచారం చేశాడు. పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని కూడా నిందితులు బెదిరించారు. తనను గంటపాటు దారుణంగా హింసించారని బాధితురాలు తెలిపింది. ఆపై నిందితులు దంపతులను అదే స్థితిలో వదిలి పారిపోయారు. అక్టోబర్ 22న బాధిత దంపతులు గూడ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నాపై ఐదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు తెలిపింది. మిగిలిన 7 నుండి 8 మంది దుర్మార్గులు కూడా అక్కడ ఉన్నారు. ఈ షోను వీక్షిస్తూ వీడియో తీశారని బాధితురాలు పేర్కొంది.

## లద్దాఖ్‌లో భారత్, చైనా బలగాల ఉపసంహారణ..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 25: భారత్- చైనా దేశాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేందుకు ఇటీవల ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహారణ ప్రక్రియ తాజాగా ప్రారంభమైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్లినట్లు భారత రక్షణ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఇక, ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరు దేశాల బలగాలు తొలగిస్తున్నట్లు భారత రక్షణ శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదికి పశ్చిమదిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కివెళ్తున్నట్లు తెలిపాయి. ఈప్రాంతాల్లో సరిహద్దులకు ఇరు వైపులా దాదాపు 10-12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు నిర్మించినట్లు సమాచారం. బలగాల ఉపసంహారణ ప్రక్రియంతా పూర్తైన తర్వాత మరో 4-5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించబోతున్నట్లు వెల్లడించారు.కాగా, వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరు దేశాలు ఒప్పందం చేసుకున్నాయి. దీని ప్రకారం.. ఎల్ఏసీ వెంబడి 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి యథాస్థితి కొనసాగనున్నాయి. భారత్- చైనా దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇప్పుడు స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల జరిగిన బ్రిక్స్ సమ్మిట్ లో ఇరు దేశాల నేతలు ప్రధాని మోడీ, జిన్ పింగ్ ఈ ఒప్పందాన్ని ధ్రువీకరించారు.

## జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులపై రాహుల్ గాంధీ స్పందన.. కేంద్రంపై ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 25:జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడులపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు . ఎక్స్‌లో కాంగ్రెస్ అధినేత తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ఎన్డీఏ ప్రభుత్వ విధానాలు విఫలమయ్యాయని ఆరోపించారు. నిరంతర ఉగ్రవాద కార్యకలాపాలు, సైనికులపై దాడులు, పౌరుల హత్యల కారణంగా ఈ రాష్ట్రం ప్రమాదపు నీడలో జీవిస్తోందని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్‌లో సైనిక వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే



వార్త చాలా బాధాకరం అని రాహుల్ గాంధీ రాశారు. "జమ్మూ కాశ్మీర్‌లోని గుల్‌మార్గ్‌లో ఆర్మీ వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే వార్త చాలా బాధాకరం. ఈ దాడిలో ఇద్దరు కూలీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను." అని ఆయన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
శనివారం 26 అక్టోబరు 2024

చూసి ముర్వాలే

## కన్నప్ప ప్రమోషన్స్.. కేదార్‌నాథ్ ఆలయంను సందర్శించిన మంచు విష్ణు




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 25: మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రబృందం. ప్రమోషన్స్ కోసం ఒక వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలని నిర్ణయించుకుంది. ఇక ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి అయిన కేదార్‌నాథ్ ఆలయంను శుక్రవారం మంచు మోహన్‌బాబు, విష్ణుతోపాటు కలిసి కన్నప్ప టీం దర్శించుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోను విష్ణు ఇన్‌స్టా వేదికగా పంచుకున్నాడు. ”12 జ్యోతిర్లింగాల యాత్రను ప్రారంభించాను. ఇందులో భాగంగా పవిత్ర కేదార్‌నాథ్ క్షేత్రాన్ని దర్శించుకున్నాం. అలాగే కన్నప్ప సినిమా కోసం అది చేయబోయే ప్రయాణం కోసం ప్రార్థించాం.” అంటూ విష్ణు రాసుకోచ్చాడు.



## ఎరుపు చీరలో..అందాలతో మెరిపిస్తూ నేహా శెట్టి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 25: హీరోయిన్ నేహా శెట్టి తాజాగా ఇలా ఎరుపు చీరలో మెరిపిస్తూ తన అందాలతో అలరిస్తుంది.



## ఉప్పొంగే ఎద అందాలతో.... ఫ్యాన్స్ కు చెమటలు పట్టిస్తున్న ప్రభాస్ హీరోయిన్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 25: బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ. మోడలింగ్ నుంచి ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ అమ్మడు తన అందాలలో యువతకు గాలం వేస్తోంది. రోజురోజుకు ఫాలోయింగ్ పెంచుకుంటోంది. తరచూ మోడ్రన్ లూక్ లో కనిపిస్తూ అభిమానుల మతి పోగొడుతోంది. తాజాగా ఈ అమ్మడు తన హాట్ ఫోటోషూట్స్ ను తన ఇన్స్ స్టా వేదికగా షేర్ చేసింది.



## బాబోయ్.. బ్లాక్ డ్రెస్‌లో దివ్యభారతి హాట్ పోజులు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 25: తమిళ భామ దివ్యభారతి తాజాగా ఇలా బ్లాక్ డ్రెస్ లో హాట్ ఫోజులతో అలరించింది.



## ట్రెడిషనల్ డ్రెస్‌లో అందంగా తయారయి కవ్విస్తున్న కేతిక శర్మ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 25: హీరోయిన్ కేతిక శర్మ తాజాగా ఇలా ట్రెడిషనల్ డ్రెస్సుల్లో అందంగా తయారయి కవ్విస్తుంది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.